


# కూరాక్కు సచ్చేటోన్నా?

-బత్తుల ప్రసాద్

**వారం కాన్నుండి బాలిగానికి సియ్యాలు కూరాకు మీద శింతపట్టుకుంది. కొనక్కచ్చుకుందామంటే శేతిలో లెక్కలేకపాయే. అప్పతెచ్చుకుందామంటే అట్ట తెచ్చుకుంటే టయానికి ఇయ్యలేదని పొట్టేళ్ళను కోసే మస్తాన్ మానం దీసింది గుర్తొచ్చే... అసలు బాలిగానికి ఈ శియ్యాల శింత ఎట్ట బట్టుకుండే ...**

ఆ మద్య కోర్టుకని బద్వేలుకు పోయినప్పుడు ఓటల్లో బువ్వ తిండానికి పోతే ఎదురుంగ కూకున్నోడు కూరాకన్నం తింటాండ. మంచి మసాల ఏసి వండి నట్టుండారు. గమగమ వాసనొచ్చాండ. బాలిగానికి కూడా తినాలని పిచ్చె. అయితే జేబులో ఇంటికి పోడానికి చార్జిగాక ఓ రెండు రూపాయలు మాత్రమే ఉందని తెలుసు కాబట్టి గమ్ముండె. బాలిగాడు పప్పుబువ్వ కలుపుకుంటా ఎదురుంగ కూకున్నోని తిట్టుసూడ గుడ్లు అనుకుంటానే సూశె. వాడు కూరాకు అంటే లెక్కలేనట్టు - ఎంకలకుండే సగం కూరాకు



మా(త్రమే తిని పక్కనే పడేచ్చాండె. 'నేనైతేదాన్ని పీల్చి నమిలి ఉయ్యక పోయిందునా' అనుకుండ.

మళ్ళీ ఛఛ వాడెట్ట దింటే మనకెందుకు వాని తట్లు సూడగుడ్డు అనుకునె. కూరాకు తిని శాన్నాల్లయింది. ఇంటికిపోయి కోన్ని కోసుకుని తినాలనుకునె. అయితే అది తన పెండ్లాం, పుట్టింటి కాన్నుండి తెచ్చుకున్న కోడిగదా అది ఒప్పుకుంటదా? అనుకుండే. ఒప్పుకోకుండ ఏమిజేచ్చది. ఎట్టన్నగాని కోసుకొని తినాల్సిందే అనుకుండే. కోర్టు కేసు మళ్ళీ వాయిదాపడి, బాలిగాడు బస్సెక్క, వాని మనసంతా కోడికూరాకు తట్టే తిరుగుతాండె.

నారాయణమ్మకు ఇద్దరు కొడుకులు. పెద్దోని పేరు సుబ్బరాయుడు. చానా మెతకోడు. చిన్నోని పేరు బాలుడు మహా ముక్కోపి. వాని సావాసగాళ్ళందరు బాలిగాడు అని పిలుచ్చాంటరు. వీళ్ళిద్దరు నాదర పిల్లోల్లుగా ఉండంగానే వాళ్ళ నాయన రోగమొచ్చి సచ్చిపాయె. అప్పట్నుండి నారాయణమ్మ ఉన్న నాలుగెకరాలు సాగు జేసుకుంటా పిల్లోల్లను పెంచి పెద్దజేసె. ఏ లోటు రాకుండా పెరిగిరి ... రెండేండ్ల కిందట అన్నదమ్ములిద్దరు పెండ్లిజేసుకుని ఏరుబోయిరి. ఉన్న భూమి సెరింత పంచుకుండిరి. నారాయణమ్మ చిన్న కొడుకు కాన్నే ఉండే.

ఓ రోజు నారాయణమ్మ సుద్దబాయికి నీళ్ళకు పాయె. బాయిలో నీళ్ళు అడుగున ఉండటంతో వాటిని సేదుకుండేకాడ బండోళ్ళ గురమ్మతో కొట్లాటపడి, మాటామాటా పెరిగె. గుర్రమ్మ ఒగ్గిసిది కాడంతో నారాయణమ్మను ఒక్క తోపుతోశె. ఆ దోవన బోతా ఈ కొట్లాట జూసిన బాలిగాడు ఎనకాముందు, ఆడమొగా తేడా సూడకుండా గురమ్మ మీదికి దూక ఇద్దరు తన్లాడుకుండిరి. గుర్రమ్మ జాకెట్టు సినిగె. తన కూతుర్ను కాకుండా, ఏరే సంబంధం చేసుకున్నదని కసిపెట్టుకొని ఉన్న గుర్రమ్మ తల్లి లచ్చుమ్మ, దొరికిందే సందు అన్నట్టు బాలిగాని మీద రేపు కేసుపెట్టిరి. పోలీసు టేషన్‌లో పడితే జామినిచ్చే నాదుడు లేకపాయె. దాంతో బాలిగాని పొలం తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చిరి. మధ్యవర్తులు సగం దిని, సగం వకీలుకు గట్టి ఇడిపిచ్చిరి. ''ఉత్త పుణ్ణానికి పొలం అమ్మాల్సి వచ్చెగదరా'' అని నారాయణమ్మ బాధపడె. ఆడదాంతో కలబడ్డం కరెట్టు కాదనె. దానికి బాలిగాడు కోప్పడి ''నీయమ్మ నీ కోసం ఆ యమ్మితో కలబడ్తే, నాదే తప్పంటావా?' అనె. నారాయణమ్మ నైతా రాంగా 'అది గాదురా నాయనా గాడిదను జంపి గల్లుకు పోయినట్టుంది' అనె. బాలిగాడు ఇనకపాయె. మాటామాటా పెరిగి నారాయణమ్మ పెద్ద కొడుకు కాడికి ఎల్లిపాయె.

బయట మంచంవేసి వసారాలో బాలిగానికోసం సాయంత్రం ఎదురు సూచ్చాండే. ఎండాకాలం కరెంటు లేకపోడంతో కిరసనాయిలు దీపం ఎలిగిచ్చె. బాలిగాడు ఇంటికొచ్చి దాల్బందరం కాడ చెప్పులిడిసి, ఇంటిపక్కన ఉన్న బానలో నీళ్ళు తీసుకుని కాళ్ళు కడుక్కుని, దండెం మీదుండే తువ్వాలు తీసుకుని ముకం తుడ్సుకుని నులక మంచం మీద కూచ్చుంటాంటే సాయిత్రి రాగి చెంబుతో నీళ్ళు తెచ్చిచ్చె. బాలిగాడు నీళ్ళు తాగుతాంటే 'కోర్టు యవ్వారం ఎంతదాకొచ్చె' అనె సాయిత్రి. 'మళ్ళీ వాయిదా ఏసినారు' అనె.
''బువ్వ పెట్టమంటావా'' అనడిగె సాయిత్రి.

''ఆ సరేగాని కోడి పెట్ట ఏది'' అనడిగ పెళ్ళాన్ని.

'దాన్ని గూడ అమ్ముతావేంది' అని రాగందీసె సాయిత్రి.

'అమ్మడానికి కాదు రేపు కోసుకుందామని' అనే తొనక్కుండ.

'ఏం కోడ్ని కోసుకునేంత సుకమేమొచ్చింది. మింగమెతుకు లేకున్న ఎచ్చులకేం తక్కువ లేదు' అంటూ సాయిత్రి గొనుగుడుకు తిరుక్కుండె. దాంతో బాలిగానికి ఎప్పటి మాదిరే కోపమొచ్చె. కాల శేత, కాలశేత పెళ్ళాన్ని ఆయాసమొచ్చేదాంక తన్నె. ఆ పూట బువ్వ తినకుండానే అటొక్కరు, ఇటొక్కరు ముడుసుకుని పండుకుండిరి.

సొగం రాతిరికాడ కోడి పెకాటిచ్చ పెళ్ళాం మొగుడు ఉలిక్కిపడిలేసిరి. వాళ్ళు తేరుకుండార్క జంగుబిల్లి కోడ్ని లాక్కపాయె. బాలిగాడు కట్టె దీసుకుని ఎంటపడె. మొబ్బయిందాన బాలిగాడి కాలికి రాయిగొట్టుకుండె. తూలిపడబోయి తమాయించుకుని కుంటుకుంటా ఇంటికొచ్చె. ఒకపక్క కోడిపోయిన బాధ, ఇంగొకపక్క కాలినొప్పి. ఈ రెండు మనసు కుతకుత లాడిచ్చాండె. సాయిత్రి గూడా బాదపడి ఊరికనల్లా నా మొగుడ్ని బాదపెడ్తినే. కోన్ని కోసుకోమని సెప్పినా బాగుండు అనుకుండే.

తెల్లార్తానే పక్క ఊళ్ళో ఉండే వాళ్ళ మేనమామ వచ్చె. 'బేస్తారం మా చిన్నాన పెండ్లి పెట్టుకున్నం. తప్పకుండ రావాల. పెళ్ళి మాటలకు పిల్సలేదని ఏమనుకోగాకు' అన బాలిగానికి మళ్ళీ కూరాకు మీద ఆశ బతికె. పెండ్లికి ఎట్టైనా పొట్టేళ్ళను కోచ్చరు. ఉత్త కూరాకేంది, బొటికూడా దండిగ తినచ్చు అనుకునే. అట్ట అనుకుంటాంటేనే నోట్లో నీళ్ళూర.

'అశోక' ఖాన్



ఇలా రాస్తున్నందుకు ఏమీ అనుకోకండేం. సంగతేటంటే, షారూక్ ఖాన్, జూహి, అజీ మీర్జాలు సంయుక్తంగా డ్రీమ్స్ అన్ లిమిటెడ్ అనే బ్యానర్ స్థాపించి ఓ సినిమా కూడా తీశారు. అది బాల్చీ తన్నేసిన సంగతి తెలిసిందే కదా. మళ్లీ అదే బ్యానర్‌పై 'అశోక చక్రవర్తి' కథని సినిమాగా తీయబోతున్నారుట. దర్శకత్వం - సంతోష్ శివన్. (ఇంతకీ అజీ మీర్జా ఈ చిత్రానికి ఎందుకు దర్శకత్వం చేయడంలేదో చెప్మా!)

పైజామ ఏసుకుని, సన్న పంచ కట్టుకుని బుజం మీద కండువా ఏసుకుని, కిర్రుసెప్పులు తొడుకుండ బాలిగాడు. సాయిత్రిగూడా తన పెండ్లప్పటి పట్టుసీర కట్టుకుని సోగ్గా తయారయ్యి, ఇద్దరు పెండ్లికి బయలుదేరిరి. ఎండాకాలం కాడంతో ఎండ చిటపట లాడిచ్చాండ. వానకాలం జడివాన కురిచ్చే గోడం బడినీళ్ళు జారినట్లు, మనుసుల ఒంటిమీద సెమట కారుతాండె.

ఆకు మండలతో ఏసిన పందిరి, దాని గుంజలకు కట్టిన టెంకాయమట్టలు, గుమ్మానికి కట్టిన మామిడాకులు, గోడలకు సున్నం బోదకొట్టమైనా ఆ ఇంట్లే పెండ్లి కూతురు మాదిరుండే. పందిరికి కట్టిన మైకులో నుండి సినిమా పాటలు ఇనిపిచ్చాండె. కొత్త గుడ్డలు ఏసుకున్న పిల్లోల్లు పందిట్లో అట్టిట్ట తిరుగుతూ ఆడుకుంటాండిరి. కొందరు పిల్లోల్లు టెంకాయ మట్టల ఈకలతో పీకలు జేసి పీ, పీ అంటా ఊదుకుంటాండిరి. మంచి మంచి సీరలు కట్టుకొచ్చిన ఆడాళ్ళు తమ సీరలు అందరు సూడాలని అట్టిట్ట తిరుగుతాండిరి. ఒగ్గిసి ఆడపిల్లోల్లు లేగదూడల మాదిరి ఎగిరి దూకుతాండిరి. కొందరు మొగోళ్ళు మంచాలమీద కూచ్చొని రాజకీయాలు మాట్లాడుకుంటాంటే ఇంకొందరు సెతుర్లాడు కుంటాండిరి. ఇంతలో ఒకడు మైకు తీసుకుని 'ఎన్నో ఏండ్లు గతించిపోయినవి గానీ' అని పద్దెం ఎత్తుకుండే. వాడు పద్దెం పాడతాంటే అందరు మెచ్చుకుంటొన్నట్టు ఇంటాండిరి. ఆ పద్దెం మద్యలో 'ఇచ్చోటనే లేత ఇల్లాలి నల్ల పూసల సౌరు' అని ఆపి మళ్ళీ మెల్లంగా గంగలో పడి కలిసిపాయె అని పాడ్తాంటే శానా మంది అబ్బ ఏం గొంతు అని మెచ్చుకుండిరి.

ఆ పెండ్లికి బాలిగాని అన్న సుబ్బరాయుడు, వాళ్ళమ్మ నారాయణమ్మ గూడా వచ్చిండిరి. బాలిగాన్ని చూసి సుబ్బరాయుడు 'ఏమిరా బాగుండవా' అని పలకరిచ్చె. 'ఆ ... బాగుండ' అని మొకం తిప్పుకుండె. నారాయణమ్మ కొడుకు పలకరిచ్చుడేమో అనుకుని ఆశగా ఆ తట్టు వచ్చె. వాడు సూసి సూడనట్లుండ, పెండ్లి తంతు ముగిసె. మాదిగోళ్ళు పలకలు ఒలె లయగా వాంచుతాండిరి. మంగళోళ్ళు బాండుతో సినిమా పాటలు బేచ్చాండిరి. కొందరు ఒగిసి పిల్లోళ్ళు పలకల ముందుకెట్ట తిప్పుతుంటే, ఇంకొందరు బాండు ముందు కులుకు డాన్స్ సేచ్చాండిరి. బాలిగూడ పోయి కాసేపు కట్టె తిప్పివచ్చె. ఇంటిపక్కన వసారాలో కొందరు నాటుసారాయి తాగుతాండిరి. పెండ్లి ఇందు మొదలాయె. పందిట్లో అటొక వర్స, ఇటొక వర్స కూచ్చుండిరి. అందిరికి మోడపాకుల ఇస్తరాకులు ఏసిరి. ఒకరు పెద్ద చాటతో తాళింపు అన్నం పెడ్తాబాయె. ఇంగొకరు గోవాకుబోటి ఏచ్చాండరి. ఇంగొకరు యాట కూరాకు బేచ్చాండిరి.

బాలిగాడు అవతల బంతి మద్యలో కూచ్చొనుండే. ఇంతకు కూరాకు ఎవురేచ్చాండిరి అని సూశ. నారాయణమ్మ కూరాకు ఏచ్చాండే. ఇంగేమి నా పంట పండింది. మా యమ్మ అయితే ఎట్టైన ఒక రవ్వ ఎక్కువే ఏచ్చది అనుకుండా ఇస్తరాకుని నీళ్ళతో బాగ తడిపె. చాటతో బువ్వ తెచ్చినోళ్ళు రెండు మూతలు పెట్టిరి. సాలు, సాలు అనే బాలిగాడు. ఇంగొకడు వచ్చి బోటి ఏశె. బాలిగాడు అన్నం మద్దన గుంతదీశె. నారాయణమ్మ కూరాకు ఏచ్చాంటే వాళ్ళమ్మ తట్టు సూడకుండా, పక్కోని తట్టు సూచ్చాండె.

నారాయణమ్మ అందరికంటే రెండు గంటెలు ఎక్కువేశె. బాలిగాడు అది సూచ్చాన్న సూడనట్టుండే. వాళ్ళమ్మ కూరాకు ఏసుకుంటా ముందుకు పాయె. బాలిగానికి ఒక్క రవ్వ ఎక్కువ ఎయ్యడం జూసి గురమ్మ అన్న అబ్బయ్యకు సర్రున మంటమండే. పుల్లుగా తాగుండే. 'బంతిలో పచ్చపాతం ఉండగుడ్దు. నీ కొడుకు అని ఎక్కువేచ్చివి. మాకేమో ఇంత పుల్సు ఒక ఎంక పారదొబ్బితివి' అనే. తాళింపన్నం కలుపుకుని దాంట్లో ఒక కూరాకు ముక్క కలిపి నోట్లో పెట్టుకుంటాన్న బాలిగాడు అబ్బయ్య అట్టనడం, అందరూ నవ్వడం ఇని సర్రున లేసి అబ్బిగాని ఎగిసి ఒక తన్ను తన్న వాడు ఇర్సుకుని ఎనిక్కపడె. అందరూ వచ్చి బాలిగాన్ని పట్టుకుండిరి. బాలిగాడు బుసగొడ్తా ''నేనేమన్నా కూరాక్కు సచ్చేటోన్నా! మాయమ్మ నాతో మాట్లాడదు. అందుకని ఇంగసాలు అని చెప్పలా'' అంటాండె.



## అమ్మో! అమితాబ్!

'అప్పిచ్చు వాడు వైద్యుడు ...' అన్నది నాటి మాట. నేడు అప్పు చెయ్యడం, తీర్చకపోవడం గొప్ప విషయాలు. బిగ్ 'బి' అమితాబ్ దాదాపు 33 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాడు. కానీ ఆయన తీర్చగలిగేది కేవలం రూ. 7.8 కోట్లు మాత్రమే. ఇది కేవలం దూరదర్శన్‌కిచెల్లించవలసిన బకాయి మాత్రమే. మిగతా సంస్థలకి ఇంకెంత చెల్లించాలో! వామ్మో! అమితాబ్- అమితాబే!



అబ్బయ్య తమ్ముడు ఈరయ్య బాలిగాని మీదికి లగెత్తె. అట్ట పెనుగులాడ్తాండిరి. ఇంతలో అబ్బిగాడు పొట్టేళ్ళను కోసిన కత్తితో బాలిగాడి తలకాయ కసుక్కున నరికె. దాంతో యాడోళ్ళు ఆడ దించుకుని ఉరికిరి. బాలిగాడు మానుపన్నట్టు కిందపడె. వాని మెడకాన్నుండి రక్తం పారి తాండవాడి మొకం వానికి పెట్టిన ఇస్తరాకు తిట్టుండ, వాని కండ్లుగూడా ఆ ఇస్తరాకులో ఉన్న కూరాకు తట్టు సూచ్చాంది ...

ఆ ఊళ్ళో జరుగుతన్న ఇంగొక పెండ్లి మైకులో నుండి ఇచ్చోటనే లేత ఇల్లాలి నల్లపూసల సౌరు గంగలో పడి కలిసిపాయే అనే పద్దం మందంగా ఇనిపిచ్చాండ...